# నిజామాబాద్-కామారెడ్డి



నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com



శనివారం 13 ఏప్రిల్ 2024 02 పేజీలు


## వడ్డీ వ్యాపారుల దుకాణాలపై ఇళ్ళ పై పోలీసుల దాడులు

- కేసు నమోదు చేసిన పోలీసులు



**ఎల్లారెడ్డి ఏప్రిల్ 12 సూర్య మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా జీరో ఫైనాన్స్ నిర్వహిస్తున్నారని పక్కా సమాచారం మేరకు శుక్రవారం పట్టణ కేంద్రంలో పలు వ్యాపార సంస్థలపై, వ్యాపారుల ఇళ్లపై ఎస్సై బొజ్జ మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఏకకాలంలో దాడులు. నిర్వహించారు . ఈ సందర్భంగా పట్టణ కేంద్రానికి చెందిన ఒక వ్యాపారస్తునీ దుకానం పై మరియు ఇంటి పై దాడి చేసి వ్యాపారి వద్ద 15 చెక్కులు 1 ప్రాంసరీ నోటు 1 సెల్ డిడి నీ స్వాధీనం చేసుకొని సీజ్ చేసి, పై అధికారుల ఆదేశాల మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.

## పంట నష్ట పోయిన రైతులకు ఎకరాకు 25,000 చెల్లించాలి



**బాన్సువాడ, ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్** బాన్సువాడ నియోజకవర్గం చందూర్ మండలంలోని లక్ష్మీ సాగర్ తాండా, మేడిపల్లి, లక్ష్మాపూర్, చందూర్ గ్రామాలు మరియు పోతంగల్ మండలంలోని టాక్లీ, సోంపూరు, యాద్గార్ పూర్ గ్రామాలలో మూడు రోజుల క్రితం కురిసిన వడగండ్ల వానతో దెబ్బతిన్న పంటలను మాజీ మంత్రి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ, బాన్సువాడ నియోజకవర్గంలోని చందూరు, పోతంగల్, కోటగిరి మండలాలలోని గ్రామాలలో మూడు రోజుల క్రితం కురిసిన అకాల వర్షం, వడగండ్ల వానతో నోటికొచ్చిన పంట దెబ్బతిన్నదని, ప్రకృతి వైపరీత్యాలతో జరిగే నష్టం ఎక్కువగా ఉంటుందని, రైతుల బాధ చూస్తుంటే ఒక రైతుగా నాకు చాలా బాధ కలుగుతుందని అన్నారు. వెంటనే సర్వే చేసి పంట నష్టం వివరాలను ప్రభుత్వానికి పంపాలని అధికారులకు సూచించారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25,000 ల నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అయన వెంట ఉన్న స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, రైతులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసుల దాడులు

- విలువైన డాక్యుమెంట్ స్వాధీనం



**కామారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 12సూర్య మేజర్ న్యూస్,** కామారెడ్డి జిల్లాలోని అక్రమ వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తున్న వారి కేంద్రాలపై పోలీసులు దాడులు చేసి విలువైన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలో అక్రమంగా వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తున్న కేంద్రాలపై పోలీసులు అకస్మిక దాడులు నిర్వహించి వారి వద్ద ఉన్న విలువైన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకొని అక్రమ మార్గాల ద్వారా అధిక వడ్డీల వడ్డీలు వసూలు చేస్తూ అమాయక ప్రజల నుండి డబ్బులను వసూలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి చేసినట్లు జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు. ఇప్పటివరకు 70 దాడులు నిర్వహించి 23 కేసులు నమోదు చేసినట్లు 49 లక్షల 58వేల రూపాయలు గ్రాముల బంగారం 315 ప్రామిసరీ నోట్లు 63 ల్యాండ్ డాక్యుమెంట్స్ 24 అగ్రికల్చరల్ ల్యాండ్ డాక్యుమెంట్లు 25 చెక్స్ పట్టా పాస్ బుక్కులు మరియు ప్రామిసరీ నోట్లు మరియు ఇతర డాక్యుమెంట్లు స్వాధీనం



చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు మోసపూరిత మాటల ద్వారా మరికొందరు వ్యాపారులు అమాయక ప్రజలను చూసి ఆర్థిక సాయం చేస్తామని తెలుపుతూ వారి వద్ద నుండి ఇల్లు మరియు ప్లాట్లు వ్యవసాయ భూములు దస్తావేజులను తీసుకొని అప్పులు ఇస్తున్నారు తిరిగి డబ్బులు చెల్లించాలని చెల్లించలేని పరిస్థితుల్లో వారి ఆస్తులను దస్తావేజులను జప్తు చేసుకొని చేసుకోవడం జరుగుతుందన్నారు ఇలా వ్యాపారం చేస్తున్న వారు సమాచారం ఉన్న వ్యాపారు అందరిపై జిల్లాలోని అన్ని పోలీస్ పోలీస్ స్టేషన్లో పరిధిపై దాడులు చేయడం జరిగిందన్నారు తనిఖీలలో పట్టుబడ్డ ఆధారాలను పరిగణలోనికి తీసుకొని ఇలాంటి అక్రమంగా వ్యాపారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ఆర్థిక మోసాలను తట్టుకోలేక కొందరు బాధితులు కుటుంబ సమేతంగా ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందని ఇలాంటి వాటిని ప్రోత్సహించకూడదని ఉద్దేశంతో ఈ దాడులను నిర్వహిస్తున్నామని తెలిపారు చట్ట వ్యతిరేక చర్యలు పాల్పడితే చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థుల ముమ్మర ప్రచారం

-గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ -బోని కొట్టాలని బిజెపి

-మూడోసారి గెలవాలని బిఆర్ఎస్



**కామారెడ్డి, ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్ :** కీలకమైన జహీరాబాద్ పార్లమెంటు ఎన్నికలలో అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జహీరాబాద్ పై ప్రధాన ఫోకస్ పెట్టి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నలుగురు మంత్రులు, ఎమ్మెల్యేలకు, ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు. గెలుపే లక్ష్యంగా జహీరాబాద్ లో పని చేయాలని ప్రత్యేక ఫోకస్ పెట్టారు. ఆపరేషన్ గులాబీ పేరిట పెద్ద ఎత్తున వలసలను మండల స్థాయిలో కొనసాగిస్తున్నారు. కామారెడ్డి, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్ నియోజకవర్గాలలో పెద్ద ఎత్తున గులాబీ ముఖ్య నేతలను మండలస్థాయి నేతలను చేర్చుకొని కాంగ్రెస్ కండువాలు కప్పి ఎలాగైనా గెలవాలని ఫోకస్ పెట్టి కార్యక్రమాలు ముమ్మరం చేశారు. జహీరాబాద్ స్థానం గెలుచుకోవడానికి కాంగ్రెస్ ప్రధాన ఫోకస్ క్షేత్రస్థాయిలో అమలు చేస్తుంది. ఈ స్థానంలోని ఏడు సెగ్మెంట్లు నాలుగు జిల్లాలలో విస్తరించాయి. 16 లక్షల ఓటర్లు ఉన్నారు. వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆందోల్ ఎమ్మెల్యే, జహీరాబాద్ సెగ్మెంట్ లో వస్తుంది. మంత్రులు దామోదర రాజనర్సింహా, కొండా సురేఖ లను జహీరాబాద్ ఇన్చార్జిగా నియమించి గెలుపు కోసం ఎత్తుగడలు అమలు చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్, బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్, టిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ లు ఎన్నికల ప్రచారం ముమ్మారం చేశారు. మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో నిర్వహిస్తూ గెలువు కోసం పాటుపడుతున్నారు. జహీరాబాద్ స్థానంలో కాషాయ దళం నుండి బోణి కొట్టాలని సిట్టింగ్ ఎంపీ, బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. టిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ మండల కార్యకర్తలను, కార్యక్రమాలను, కార్యకర్తల సమావేశం నిర్వహించి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇద్దరు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు రూలింగ్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని సమాచారం. ఈ సెగ్మెంట్లో ఒకే ఒక బిజెపి ఎమ్మెల్యే కామారెడ్డి నుండి కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ప్రాతినిధ్యం వహియిస్తున్నారు. ప్రస్తుతం రమణారెడ్డికి జహీరాబాద్ బిజెపి ఎన్నికల ఇన్చార్జి అప్పగించారు. ప్రధాని మోడీ చరిష్మా కేంద్రంలో బీజేపీ అధికారంతో ఉండడం ఎలాగైనా బోణి కొట్టాలని బిజెపి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. పదిన పాటు టిఆర్ఎస్ నుండి ఎంపీగా పనిచేసిన నియోజకవర్గంలో ముమ్మర ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు. కుల సంఘాలు, యువత, మహిళల వర్గాలను ఆకట్టుకోవడానికి బిజెపి గుమ్మడి ప్రయత్నాలు చేస్తుంది. ఎటోచ్చి బిఆర్ఎస్ అభ్యర్థి పరిస్థితి దయనీయంగా ఉంది. ముఖ్య నాయకులు మండల స్థాయి నాయకులు కాంగ్రెస్ కండువాలు కప్పుకోవడంతో అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ ఇన్చార్జిలతో నాయకులతో ప్రచారం కొనసాగిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఉన్న టిఆర్ఎస్ కేడర్ సగం వరకు ఇతర పార్టీలకు వెళ్లిపోయారు. జహీరాబాద్ పార్లమెంటు పరిధిలో బిఆర్ఎస్ పరిస్థితి గడ్డు పరిస్థితి కనిపిస్తుంది. ప్రధాన పోటీ ఈ సెగ్మెంట్లో కాంగ్రెస్ వర్సెస్ బిజెపి గా కనిపిస్తుందని రాజకీయ వర్గాల సమాచారం.





## నేడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గ్రామస్థాయి,మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

**ఎల్లారెడ్డి రూరల్ 12 ఏప్రిల్ సూర్య న్యూస్**



ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నాడు జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎల్లారెడ్డి మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా తెలిపారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో ఉదయం 10:30కు క్యాంప్ కార్యాలయంలో సమావేశం ప్రారంభమవుతుందని, ఎల్లారెడ్డి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా విజ్ఞప్తి చేశారు.

## జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టనున్న బీబీ పాటిల్

**కామారెడ్డి, ఏప్రిల్ 12, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అందరి చూపు జహీరాబాద్ వైపు ఉంది. ఎందుకంటే జహీరాబాద్ నియోజకవర్గం 3 జిల్లాలతో కూడి ఉన్నది. ఈ నియోజకవర్గంలో గతంలో ఏ ఒక్క అభ్యర్థి కూడా మూడుసార్లు ఎంపీగా ఎన్నిక కాలేదు. ఎందుకంటే ప్రజల తీర్పు ఒకటి రెండుసార్లు తప్ప మూడోసారి అవకాశం ఎవరికీ ఇవ్వలేదు. ఈసారి బిజెపి, కాంగ్రెస్, టీఆర్ఎస్ అభ్యర్థులలో సరైనటు వంటి వ్యక్తిని, పార్టీని ప్రజలు నిర్ధారణకు వచ్చారు. ఎందుకంటే గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన సురేష్ శెట్కర్ కార్యకర్తలకు అందుబాటులో లేక నియోజకవర్గ అభివృద్ధికి కూడా ఏం చేయలేకపోయిందని ఇప్పటికే ప్రజల్లో అపోహ ఉంది. మరో వైపు టిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, ఎప్పుడూ చూడని వ్యక్తిగా కేవలం ఎన్నికల కొరకు మాత్రమే ప్రజల ముందుకు రావడంతో ప్రజలు ఆయన పట్ల అంతంతా మాత్రంగానే ఉన్నారు. ముగ్గురిలో హాలో వేర్ ఈజ్ వేసుకుంటే కొంతమేరకు బీబీ పార్టీలే సరైన వ్యక్తి అని నిర్ధారణకు వస్తున్నారు. సూర్య దిన పత్రిక సర్వేలో దాదాపు ముగ్గురి అభ్యర్థులలో బీబీ పాటిల్ ముందువరుసలో ఉన్నారు. ఏది ఏమైనా బీబీ పాటిల్ ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ కొట్టే అవకాశం లేకపోలేదు. కొంత మేరకు ప్రజలకు అందుబాటులో ఉండి, కొంత సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో బీబీ పాటిల్ ఉండడం గమనార్హం పార్టీలకతీతంగా బీబీ పాటిల్ వైపు ప్రజలు మొగ్గుచూపుతున్నారు.

## మానవత్వం చాటుకున్న మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్

**బిక్కనూర్ ఏప్రిల్ 12 సూర్య మేజర్ న్యూస్:**

మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ గోను ఎల్లం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పురం రాజమౌళి బాధిత కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబం కావడంతో తనవంతుగా నెలకు సరిపడా బియ్యంతో పాటు నిత్యవసర వస్తువులను అందజేసినట్లు ఆయన చెప్పారు. నిరుపేదలను ఆదుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సిబ్బంది గంగారెడ్డి, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీ



**బిక్కనూర్ ఏప్రిల్ 12 సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని ఉపాధి హామీ కూలీలకు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, వడదెబ్బ తగలకుండా వారు పనిచేసే చోట మండలంలోని అన్ని ప్రాంతాలలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నట్లు మండల వైద్యాధికారి యోమీమా చెప్పారు. ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ నివారణ పై అవగాహన కల్పిస్తూ ,ఆశా కార్యకర్తలు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నారని, ఉపాధి హామీ కూలీలు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## వడ్డీ వ్యాపారుల దుకాణాలపై పోలీసుల దాడులు



**బిక్కనూర్ ఏప్రిల్ 12 సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా జీరో ఫైనాన్స్ నిర్వహిస్తున్నారని పక్కా సమాచారం మేరకు శుక్రవారం మండల కేంద్రంలో పలు వ్యాపార సంస్థలపై, వ్యాపారుల ఇళ్లపై ఎస్సై సాయి కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఏకకాలంలో దాడులు. నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన కోడిప్యాక వెంకటేశం,, మురికి రాజేశం అనే వ్యాపారుల వద్ద పెద్ద ఎత్తున ప్రాంసరీ నోట్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి, ప్రొసీడర్ ప్రకారం వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయికుమార్ చెప్పారు. మండల కేంద్రంలో అక్రమంగా చిట్టీలు, వడ్డీ వ్యాపారం చేస్తున్న వ్యాపారులపై పోలీసులు దాడులు నిర్వహించడంతో మండలంలో వివిధ గ్రామాలలో ఉన్న వ్యాపారులలో అలజడి నెలకొంది.

## నేడు బారాస ముఖ్య నాయకుల సమావేశం

**- ముఖ్య అతిదులుగా పాల్గొనున్న మాజీ శాసనసభ స్పీకర్ పోచారం మాజీ ఎమ్మెల్యే జజాల. గాలి అనిల్ కుమార్**

**ఎల్లారెడ్డి,ఏప్రిల్ 12 సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని వికెవి ఫంక్షన్ హాల్ లో శనివారం ఎల్లారెడ్డి,నాగిరెడ్డి పేట మండలాల భారాస ముఖ్యనాయకుల సమావేశం మధ్యాహ్నం1:00 గంటలకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అధితులుగా రాష్ట్ర మాజీ శాసన సభ స్పీకర్ బాన్స్ వాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ జయ రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ హాజరవుతున్నారని ఎల్లారెడ్డి బారాస పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ గుప్తా తెలిపారు. కావున బారాస మండల గ్రామ ముఖ్య నాయకులు హాజరై సమావేశం విజయవంతం చేయాలని బారాస పట్టణ అధ్యక్షులు ఆదిమూలం సతీష్ కుమార్ ప్రకటనలో తెలిపారు.

## కుస్తీ వీరుడు నాందేడ్‌కు ప్రథమ బహుమతి

**లింగంపేట్, 12ఏప్రిల్, సూర్య మేజర్ న్యూస్**

లింగంపేట్ మండలం కేంద్రంలో మత్తడి పోచమ్మ పరిసర ప్రాంతంలో గత ఐదు రోజులుగా ఉగాది ఉత్సవాలు జరిగాయి చివరి రోజైన శుక్రవారం కుస్తి పోటులు నిర్వహించగా పోటీల్లో నాందేడ్ కు చెందిన గజానంద్ కు ప్రథమ బహుమతి మూడు తులాల వెండి కడియం,గాంధారి మండలం పేట్ సంగం గ్రామానికి చెందిన శివాజీకి ద్వితీయ బహుమతి రెండు తులాల వెండి కడియం గెలుపొందారు.ఆలయ కమిటీ సభ్యులు కుస్తీ వీరులకు బహుమతులు అందజేశారు.ఈ కుస్తీ పోటీల్లో మహారాష్ట్ర, నాందేడ్,దెగ్లూరు,వివిధ మండలాల మల్ల యోధులు కుస్తీ పోటీలు



పాల్గొన్నారు. ఉదయం రథోత్సవం నిర్వహించారు. ఉగాది మత్తడి పోచమ్మ ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బొల్లారం సాయిలు,ఉపాధ్యక్షులు ఆకుల సంగయ్య,కార్యదర్శి రాజారాం బాలయ్య, కోశాధికారి గౌడ శ్రీను,ముధం సాయిలు, కమిటీ సభ్యులు చేపురి పోశెట్టి, కమ్మరి వెంకటేశం, పరిపల్లి సురేష్,సుప్పాల సందీప్,రాజారాం నాగరాజు,బొల్లారం క్రాంతి కుమార్,లింగంపేట్ మండల యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల సెంటర్లను పరిశీలించిన జేసి

**ఎల్లారెడ్డి ఏప్రిల్ 12 సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగాల్ గండి మాసానిపేట్. ఎల్లారెడ్డి లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జాయింట్ కలెక్టర్ చంద్రమోహన్ పరిశీలించారు.చంద్రమోహన్ డిటి సురేష్‌తో కలిసి కొనుగోలు సెంటర్ల ఇన్చార్జిలతో మాట్లాడారు కొనుగోలు సెంటర్లు ఐన అడవి లింగాల గండి మాసానిపేట్ ఎల్లారెడ్డి మూడు సెంటర్లను పరిశీలించి సెంట్రల్ వద్ద త్రాగునీరు టెంట్ సౌకర్యం ఏర్పాటు చెయ్యాలని పలు సూచనలు చేశారు మరియు ధాన్యాన్ని తరలించేందుకు ట్రాన్స్పోర్ట్ విషయంలో లారీల విషయంలో ఏదైనా ఇబ్బందికి ఉంటే డిటి తెలియచేయాలి అని అన్నారు కొనుగోలు కేంద్రాలలో తొందరగా కాంటలు చేసి పంపేయాలని సూచించారు ఈ కార్యక్రమం లో సెక్రెటరీ విశ్వనాథం .తో పాటు కొనుగోలు సెంటర్ ఇన్చార్జిలు మరియు రైతులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఎల్లారెడ్డి, ఏప్రిల్ 12,సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి సబ్ స్టేషన్ పరిధిలోని శనివారం రెండు గంటలపాటు విద్యుత్ సరఫర కు అంతారాయం కలుగుతుందనీ శుక్రవారం ఏఈ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లారెడ్డి మండలంలోని. మత్తమల్ల సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 8:30 నుంచి 11 గంటల వరకు సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా కరెంటు సరఫరా నిలిపి వేస్తున్నట్టు ట్రాన్స్కో ఏఈ సత్యనారాయణ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

